ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
20-11-2024
బుధవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 75 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## నింగిలోకి దూసుకెళ్లిన జీశాట్-20

✍ జయభేరి, న్యూఢిల్లీ నవంబర్ 19:

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో (ISRO) రూపొందించిన అత్యాధునిక సమాచార ఉపగ్రహం జీశాట్ 20 (GSAT 20) విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. అమెరికా ఫ్లోరిడాలోని కేప్ కెనవెరాల్ ప్రయోగ కేంద్రం నుంచి స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్లింది. 34 నిమిషాల పాటు ప్రయాణించిన అనంతరం ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశపెట్టింది. కొద్ది రోజుల్లో కర్ణాటలోని ...మిగతాది 2 లో



# వరంగల్.. మహనీయుల నేల

...మిగతాది 2 లో

"అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేసే బాధ్యత ప్రజా ప్రభుత్వానిది. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే 22 లక్షల రైతు కుటుంబాలకు 18 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేశాం. మాట ఇస్తే మడమ తిప్పకుండా అందరికి రుణమాఫీ చేసే బాధ్యత మాది. మీ ఖాతాల్లో పొరపాట్లను సవరించుకోండి. రుణమాఫీపై తప్పుడు మాటలు నమ్మకండి. మీకు అండగా నిలబడుతా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.


✍ జయభేరి, వరంగల్, నవంబర్ 19:

రాష్ట్రానికి ప్రతి నెలా 18,500 కోట్ల ఆదాయం వస్తుంటే, అందులో దాదాపు 6,500 కోట్లు జీతాలు, పెన్షన్ల కింద చెల్లిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పులపై అప్పు, వడ్డీ కింద మరో 6,500 కోట్లు పోతున్నాయని, ఇక మిగిలిన 5,500 కోట్ల ఆదాయం ఉంటే... ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ రూపాయి రూపాయి కూడబెట్టి రైతు రుణమాఫీ చేశామని చెప్పారు. ఏడాది పాలన సందర్భంగా "ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని వరంగల్ నగరంలో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ వేదిక నుంచి ఒకేసారి 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణ, బీమా చెక్కులను అందజేశారు. మహిళా సంఘాలు నిర్వహించే సౌర విద్యుత్ కొనుగోలుపై డిస్కంలు సెర్ప్ కు మధ్య కుదిరిన ఒప్పంద పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మార్చుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్ని సీఎం రేవంత్ రెడ్డి ముందుగా స్వయం సహాయక మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అనంతరం అశేషంగా హాజరైన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ రాష్ట్రం పండించనంత ధాన్యం పండింది. 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించారు.



## కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రజలకు అంకితం

వరంగల్ నగరంలో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అంకితం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధుల తోడుగా కళాక్షేత్రానికి ప్రారంభోత్సవం చేశారు. అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా కవి కాళోజీ నారాయణ రావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కాళోజీ ఫోటో గ్యాలరీని, అలాగే తొలి ప్రదర్శనగా వారి జీవితంలోని కొన్ని ఘట్టాలను గుర్తుచేస్తూ రూపొందించిన లఘుచిత్రాన్ని వీక్షించారు. అక్కడే డిజిటల్ పద్ధతిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఖరారు

✍ జయభేరి, మాస్కో నవంబర్ 19:

రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ భారత పర్యటన ఖరారయింది. ఈ విషయాన్ని రష్యా ప్రతినిధి వెల్లడించారు. పుతిన్ అతి త్వరలోనే భారత్ పర్యటిస్తారని అధికారిక ప్రకటన విడుదల చేశారు. రష్యాఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఆయన భారత్ కు రాబూనడం ఇదే తొలిసారి కావడం విశేషం.ఇదిలావుండగా అణ్వాయుధాల వినియోగాన్ని అనుమతించే నిబంధనలను మరింత సరళతరం చేసే కీలక దస్త్రంపై పుతిన్ సంతకం చేశారు. దీర్ఘశ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపైకి ప్రయోగించేందుకు ఉక్రెయిన్ కు అమెరికా అనుమతించిన వేళ పుతిన్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.


## బిల్లుకు మండలి ఆమోదం



ఏపీ శాసనమండలిలో మంగళవారం ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. సాధారణంగా ప్రభుత్వం ప్రవేశపెట్టే తీర్మానానికి, ప్రతిపక్ష సభ్యులు అడ్డుకోవడం, నినాదాలు చేయడం వంటివి సాగుతూ ఉంటాయి. కానీ ఏపీ శాసనమండలిలో మంగళవారం అందుకు భిన్నమైన వాతావరణం లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏపీ పంచాయతీరాజ్ సవరణ చట్టం 2024 ను ప్రవేశపెట్టారు.

✍ జయభేరి, విజయవాడ, నవంబర్ 19:


శాసనమండలి సమావేశాలు ప్రారంభమైన అనంతరం కొద్దిసేపు టీడీపీ కూటమి వర్సెస్ వైసీపీ మధ్య పలు అంశాలపై వాదోపవాదాలు సాగాయి. అనంతరం శాసనమండలిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి హోదాలో ...మిగతాది 2 లో



## ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పదవీకాలం పొడిగింపు?

✍ జయభేరి, న్యూ ఢిల్లీ నవంబర్ 19:

భారతీయ రిజర్వు బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ పదవీకాలాన్ని కేంద్ర మరోసారి పొడిగించే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలిసింది. ఆయన ప్రస్తుత పదవీ కాలం వచ్చే నెల డిసెంబర్ 10తో ముగియనుంది. ఈ స్థానం కోసం ఇతర అభ్యర్థులను ఎవరినీ ఇప్పటి వరకూ ఎంపిక చేయలేదని తెలిసింది. దీంతో ఆయన పదవీకాలం రెండోసారి పొడిగించే అవకాశం ఉన్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. మహారాష్ట్ర ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత పొడిగింపును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.కాగా, 1980వ బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన శక్తికాంత దాస్.. 2018 డిసెంబర్ 12న ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి వరకు ఆర్బీఐ గవర్నర్‌గా ఉర్జిత్ పటేల్ తన పదవీ కాలానికి ముందే రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో కేంద్రం శక్తికాంత దాస్‌ను నియమించింది. అప్పటి నుంచి అదే పదవిలో కొనసాగుతున్నారు. 2021 డిసెంబర్ 10కి ఆయన మూడేళ్ల పదవీ కాలం ముగియడంతో.. కేంద్రం మరోసారి ఆయనకే పట్టం కట్టింది. మరో మూడేండ్ల పాటు ఆయన ఆ పదవీకాలం పొడిగించారు. ఈ ప్రకారం వచ్చే నెల డిసెంబర్‌తో ఆయన పదవీ కాలం ముగుస్తుంది. అయితే, మరోసారి ఆయన్ని ఆర్బీఐ గవర్నర్‌గా కొనసాగించాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.మరోసారి ఆయన పదవీ కాలం పొడిగిస్తే.. బెనగల్ రామారావు తర్వాత అత్యధిక కాలం ఆర్బీఐ గవర్నర్‌గా చేసిన వ్యక్తిగా దాస్ నిలవనున్నారు. రామారావు 1949 1957 మధ్య ఏడున్నర సంవత్సరాల పాటు ఆర్బీఐ చీఫ్ బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పటివరకు ఆయనే అత్యధిక కాలం ఆ పదవిలో ఉన్నారు. ఇప్పుడు ఆయన తర్వాత అత్యధిక కాలం ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన వ్యక్తిగా దాస్ నిలవనున్నారు. అయితే, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.1980వ బ్యాచ్ తమిళనాడు క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శక్తికాంత దాస్.. 2017 వరకు కేంద్ర ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శిగా పని చేశారు. 2016లో నోట్ల రద్దు టైంలో కేంద్రంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ఆర్థికశాఖలో పని చేస్తున్నప్పుడు 8 బడ్జెట్ల రూపకల్పనలో భాగస్వామి అయ్యారు. ఆర్థికం, పన్నులు, పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పన కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 38 ఏండ్ల కెరీర్‌లో శక్తికాంత దాస్ వివిధ బాధ్యతలు నిర్వర్తించారు.



## యుద్ధ సంక్షోభం రాబోతుందా..?

✍ జయభేరి, న్యూఢిల్లీ నవంబర్ 19:


నాటో దేశాల్లో జనం యుద్ధ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధం అవుతున్నారు. నార్వే, స్వీడెన్, ఫిన్‌ల్యాండ్ దేశాలు తమ ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. ఒకవేళ సంక్షోభం తలెత్తితే, దాన్ని ఎదుర్కొనేందుకు అన్ని నిత్యావసరాలు స్టాకప్ చేసుకోవాలని ఆయా దేశాల్లో ప్రభుత్వ ప్రచారం జరుగుతోంది. ఒకవేళ యుద్ధం వచ్చినా.. లేదా ఏదైనా సంక్షోభం వచ్చినా.. దాన్ని ఎలా ఎదుర్కోవాలన్న రీతిలో అనేక నార్డిక్ దేశాలు తమ ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు స్థానిక మీడియాలు పేర్కొంటున్నాయి.స్వీడెన్ తమ ప్రజలుకు లక్షల్లో బుక్‌లెట్లను పంచుతోంది. సంక్షోభం లేదా ...మిగతాది 2 లో

## జీవో 16కు హైకోర్టు షాక్



✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 19:

రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత BRS ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా ...మిగతాది 2 లో



2 లో

## విశాఖలో "లా" విద్యార్థిని గ్యాంగ్ రేప్

ప్రియుడే నయవంచకుడిగా మారాడు. ప్రియురాలిపై తన ఫ్రెండ్స్ తో అత్యాచారం చేయించాడు. గ్యాంగ్ రేప్ తో ఆమె అవమానభారంతో కృంగిపోయింది. ఆమెతో ఏకాంతంగా ఉన్న సమయంలో తీసిన వీడియోలను చూపించి ఆమెను బెదిరించి మళ్ళీ తమ కోర్కెను తీర్చమని చెప్పడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించింది.

▶▶ మొదటిపేజీ తరువాయి

## వరంగల్.. మహనీయుల నేల

ఈ ధాన్యానికి ఎంఎస్పీతో పాటు సన్నబియ్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చి కొంటున్న రాష్ట్రం దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమే. ఎంతో చారిత్రక ప్రాముఖ్యత, ప్రాశస్త్యం కలిగిన వరంగల్ జిల్లా గత పదేండ్లలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేక నిర్లక్ష్యానికి గురైంది. అందుకే హైదరాబాద్‌తో సమానంగా అభివృద్ధి చేయాలని సంకల్పించాం. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే భౌగోళికంగా సగం తెలంగాణను అభివృద్ధి చేసినట్టవుతుంది. జాతీయస్థాయి పరిశ్రమలు, ఇక్కడ ఎయిర్‌పోర్టు రావడం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాకతీయ వర్సిటీ అభివృద్ధి పథంలో డిపించడం ద్వారా సగం తెలంగాణ అభివృద్ధి బాట పట్టినట్టేనని భావించి ఈ బాధ్యత తీసుకుంది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఐదారు ఎయిర్ పోర్టులు ఉంటే... తెలంగాణలో ఒకే ఒక్క ఎయిర్‌పోర్టు ఉంది. అందుకే వరంగల్‌తో పాటు కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో కూడా విమానాశ్రయాలను స్థాపించి రాష్ట్రంలో పెట్టుబడులను తెచ్చి పరిశ్రమలను పెట్టుకుని తెలంగాణను అభివృద్ధి పథంవైపు నడిపించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది. తెలంగాణ పౌరుషానికి మారుపేరు కాళోజీ గారిని గుర్తించని ప్రపంచమే లేదు. ప్రజాకవి కాళోజీ ప్రభావం అందరిపైనా బలంగా ఉంది. కళాప్రాంగణాన్ని గత ప్రభుత్వం పదేండ్లు విస్మరించింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు కేటాయించి పూర్తి చేశాం. ఇది మీరిచ్చిన ప్రభుత్వం. ఇందిరమ్మ రాజ్యం పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నం. ఏ గడ్డ నుంచి పోరాటం మొదలుపెట్టామో ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అదే గడ్డ మీద ఉత్సవం జరుపుకున్నం. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డల కోసం ఒక్క రోజు... ఒక్క నిమిషం... సెలవు తీసుకోకుండా రోజు 18 గంటలు పనిచేస్తా. ఆఖరు శ్వాస వరకు... చివరి రక్తపు బొట్టు వరకు... తెలంగాణ కోసం అంకితమవుతా...

## బిల్లుకు మండలి ఆమోదం

ఏపీ పంచాయతీరాజ్ సవరణ చట్టం 2024ను ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉన్నప్పటికీ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేలా సవరణ చేసి పవన్ కళ్యాణ్ చట్టాన్ని ప్రవేశపెట్టారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికల సమయంలో గతంలో ఇద్దరి కంటే ఎక్కువగా సంతానం కలవారు పోటీలో పాల్గొనే అవకాశం ఉండేది కాదు. తాజాగా శాసనమండలిలో ప్రవేశపెట్టిన చట్టం ద్వారా ఇద్దరికంటే ఎక్కువ మంది సంతానం కలవారు కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులవుతారు. పవన్ కళ్యాణ్ సవరణ చట్టం పై ప్రసంగించిన అనంతరం వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. తాము ఈ బిల్లుకు ఆమోదం తెలుపుతున్నామని, తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ప్రకటించారు. దీనితో స్పీకర్ చట్టాన్ని ఆమోదించి శాసనమండలి సమావేశాలను బుధవారానికి వాయిదా వేశారు. వైసీపీ పాలనలో 30,000 మహిళలు, బాలికలు అదృశ్యం అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ పై ఇటీవల వైసీపీ విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. వైసీపీ ప్రభుత్వంలో మహిళల భద్రతను అస్సలు పట్టించుకోలేదని, మహిళల అదృశ్యంపై నాడు వైసీపీ ప్రభుత్వం ఒక్క ప్రకటన కూడా చేయలేదన్నారు. కానీ తమ ప్రభుత్వంలో పటిష్టమైన లా అండ్ ఆర్డర్ పై దృష్టిసారించి, పాత కేసులను ఛేదించేందుకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. వైజాగ్ పోలీసులు తమ విధులలో భాగంగా మహిళల భద్రతకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను తాను అభినందిస్తున్నట్లు పవన్ అన్నారు. హోమ్ మంత్రి వంగలపూడి అనిత సారథ్యంలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు భేష్ అంటూ పవన్ అన్నారు.

## జీవో 16కు హైకోర్టు షాక్

విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది పిటిషనర్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పుడైనా మమ్మల్ని గుర్తించి, మా కుటుంబ సమస్యలు తెలుసుకుని జాబ్ పర్మినెంట్ చేయాలి... ఇదే మాట కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి తరచుగా వింటూనే ఉంటాం. కొన్నిసార్లు ప్రభుత్వాలు వారిపై సానుకూల నిర్ణయాలు తీసుకుని రెగ్యూలరైజ్ (ఉద్యోగాల క్రమబద్ధీకరణ) చేస్తాయి. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం నేడు విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారనున్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు.

## యుద్ధ సంక్షోభం రాబోతుందా..?

యుద్ధం వస్తే ఏం చేయాలన్న టైటిల్‌తో ఆ బుక్స్‌ను రిలీజ్ చేసింది. ఉక్రెయిన్ సంక్షోభం నేపథ్యంలో పరిస్థితి మరీ క్షీణిస్తోందని, అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్వీడెన్ ఆ కరపత్రాల్లో చెబుతుఉన్నట్లు తెలుస్తోంది. సెక్యూర్టీ పరిస్థితి చాలా భయానకంగా ఉందని, సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు మనం సంసిద్ధంగా ఉండాలని, యుద్ధాన్ని కూడా ఎదుర్కోవాలని స్వీడిష్ సివిల్ కాంటిన్‌జెన్సీ ఏజెన్సీ డైరెక్టర్ మైఖేల్ ప్రిసెల్ తెలిపారు. ఇక యుద్ధ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఫిన్‌ల్యాండ్ ఏకంగా ఓ కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. సంక్షోభ యుద్ధ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆ బుక్‌లెట్‌లో చెప్పింది. నార్వేలో కూడా కరపత్రాలను జారీ చేస్తున్నారు. వాతావరణం సరిగా లేకపోయినా.. యుద్ధం వచ్చినా.. ఆ పరిస్థితిని ఓ వారం రోజుల పాటు స్వయంగా ఎదుర్కొనేందుకు రెడీగా ఉండాలని ఆ కరపత్రంలో తెలిపారు. సంక్షోభం వచ్చినప్పుడు ఎలా దాన్ని ఎదుర్కోవాలన్న రీతిలో ఎక్కువ శాతం మార్గదర్శకాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజలు తమను తాము కాపాడుకోవాలన్న సందేశాన్ని ఇచ్చారు.

## నింగిలోకి దూసుకెళ్లిన జీశాట్20

హసన్‌లో ఉన్న ఇస్రో మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ సెంటర్ ఈ ఉపగ్రహాన్ని నియంత్రణలోకి తీసుకుంటుంది. వాణిజ్య పరంగా స్పేస్‌ఎక్స్, ఇస్రో మధ్య ఇదే తొలి ప్రయోగం కావడం విశేషం. 4,700 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని ఇస్రో వద్ద ఉన్న రాకెట్లు తీసుకెళ్లేందుకు సాధ్యం కాకపోవడంతో టెస్లా సీఈవో ఎలాన్ మాస్క్‌కు చెందిన అంతరిక్ష పరిశోధన సంస్థ సహకారం తీసుకున్నది. ఇది 14 ఏండ్లపాటు సేవలు అందించనుంది. అండమాన్ నికోబార్, లక్షద్వీప్‌తో పాటు భారత్ మొత్తాన్ని కవర్ చేసి బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తుంది. అదేవిధంగా విమానాల్లో వైఫై సేవలు మరింత విస్తృతం కానున్నాయి. ఆధునిక కా బ్యాండ్ ఫ్రీక్వెన్సీని మాత్రమే ఉపయోగించే ఉపగ్రహాన్ని ఇస్రో రూపొందించడం ఇదే మొదటిసారి. కాగా, జీశాట్ 20 ఉపగ్రహం 14 ఏండ్ల పాటు సేవలు అందించనుందని, భూకేంద్రంలోని మౌలికసౌకర్యాలు శాటిలైట్‌తో అనుసంధానం కానుందని ఇస్రో చీఫ్ సోమనాథ్ అన్నారు. బెంగళూరులోని యూఆర్ రావ్ శాటిలైట్ సెంటర్ నుంచి ప్రయోగాన్ని ఆయన పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. కచ్చితమైన కక్ష్యలోకి ఉపగ్రహం చేరడంతో ప్రయోగం విజయవంతమైంది. ఉపగ్రహంలో ఎటువంటి సమస్యలు లేవు.. సోలార్ ప్యానెల్లు అమర్చామని చెప్పారు.

## విశాఖలో "లా" విద్యార్థిని గ్యాంగ్ రేప్

ప్రియుడే నయవంచకుడిగా మారాడు. ప్రియురాలిపై తన ఫ్రెండ్స్ తో అత్యాచారం చేయించాడు. గ్యాంగ్ రేప్ తో ఆమె అవమానభారంతో కృంగిపోయింది. ఆమెతో ఏకాంతంగా ఉన్న సమయంలో తీసిన వీడియోలను చూపించి ఆమెను బెదిరించి మళ్ళీ తమ కోర్కెను తీర్చమని చెప్పడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని నిలువరించి విషయం అడుగగా ఆమె జరిగిందంతా చెప్పడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి తమ కుమార్తెకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసారు. అత్యాచార ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత విశాఖ పోలీస్ కమీషనర్ తో ఫోన్ లో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. విశాఖలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం. బాధితురాల కుటుంబానికి ప్రభుత్వం ఉండగా ఉంటుందని అన్నారు.

# 2, 4 గంటల్లో తిరుమలేశుని దర్శనం... సాధ్యమేనా

**తిరుమలలో సర్వ దర్శనానికి వచ్చే భక్తులకు 2, 3 గంటల్లోనే శ్రీవారి దర్శన భాగ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీటీడీ నిర్ణయించింది. ఈ మేరకు ఇది ఎలా సాధ్యమనే విషయాలు పరిశీలిస్తే.. కంకణం విధానం తిరిగి అమల్లోకి తీసుకొస్తారనే ప్రచారం సాగుతోంది. కాగా, కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశుని దర్శనానికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. వీరికి రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, రూ. 10,500 ప్రత్యేక దర్శనం, ఆర్జిత సేవలు, స్లాట్ దర్శనం, సర్వ దర్శనం వంటి విధానాలు అమల్లో ఉన్నాయి.**




**జయభేరి, తిరుమల, నవంబర్ 19:** కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశుని దర్శనానికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. వీరికి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, రూ.10,500 ప్రత్యేక దర్శనం, ఆర్జిత సేవలు, స్లాట్ దర్శనం, సర్వ దర్శనం వంటి విధానాలు అమల్లో ఉన్నాయి. తిరుమలకు వచ్చే భక్తులు అత్యధికులు సామాన్య భక్తులే. వీరికి పెద్దపీట వేస్తామని టీటీడీ నూతన పాలక మండలి చెబుతోంది. అయితే, రద్దీ ఉన్న సమయాల్లో వైకుంఠం రెండో క్యూ కాంప్లెక్స్‌లోనే దాదాపు 30 గంటలు స్వామి వారి దర్శనం కోసం సామాన్య భక్తులు వేచి చూడాల్సి వస్తోందిస్లాట్ దర్శనం అంటే శ్రీనివాసం, విష్ణునివాసంలో ఆధార్ కార్డు ద్వారా భక్తులకు దర్శన సమయం కేటాయిస్తారు. దీంతో 2, 3 గంటల్లోనే దర్శనం పూర్తవుతుంది. అయితే, ఈ టికెట్లు పరిమితంగానే ఉంటాయి. అటు, అలిపిరి, శ్రీవారి మెట్ల నుంచి కాలి నడకన వచ్చే భక్తులకు గతంలో దివ్య దర్శనం పేరుతో కొన్ని టికెట్లు కేటాయించేవారు. ఇందులో భాగంగా 2, 3 గంటల్లోనే శ్రీవారి దర్శనం పూర్తయ్యేది. అయితే, గత ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేసింది. 2 దశాబ్దాల కిందట టీటీడీ ఈవోగా ఐవీ సుబ్బారావు ఉన్న సమయంలో 'కంకణం' విధానం ప్రవేశపెట్టారు. దీని ప్రకారం ప్రతీ భక్తుడి చేతికి రిస్ట్ బాండ్ తరహాలో ఓ కంకణాన్ని ట్యాగ్ చేస్తారు. ఇది వాటర్ ప్రూఫ్ తరహాలో ఉంటుంది.

**తిరుపతిలోని అనే కేంద్రాలతో పాటు రేణిగుంట తదితర ప్రాంతాల్లో వేసేవారు. ఈ విధానంతో మనకు కేటాయించిన సమయానికి వెళ్లి 2, 3 గంటల్లోనే స్వామి దర్శనం చేసుకుని రావొచ్చు. టీటీడీ ప్రస్తుత ఛైర్మన్ ఈ అంశాన్ని గతంలో ప్రస్తావించారు. దీన్నే తిరిగి అమలు చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. 30 ఏళ్ల క్రితం వరకూ సామాన్య భక్తుడు కూడా శ్రీవారి మూలవిరాట్‌ను అత్యంత సమీపంలో అంటే కులశేఖరపడి వరకూ వెళ్లి దర్శనం చేసుకోవచ్చు. ప్రస్తుతం వీఐపీలు, రూ. 10,500 దర్శనాలకు మాత్రమే ఇక్కడి వరకూ అనుమతిస్తున్నారు. తర్వాతి కాలంలో లఘు దర్శనం ఏర్పాటు చేశారు. దీని ప్రకారం గరుడాళ్వార్ సన్నిధి నుంచి జయవిజయులను దాటి స్నపన మండపం వరకూ వెళ్లి దర్శించుకునేవారు. అనంతరం దీన్ని కూడా రద్దు చేసి గరుడాళ్వార్ సన్నిధి నుంచి దర్శనం కల్పిస్తున్నారు.**

దీన్ని తిరుపతిలోని అనే కేంద్రాలతో పాటు రేణిగుంట తదితర ప్రాంతాల్లో వేసేవారు. ఈ విధానంతో మనకు కేటాయించిన సమయానికి వెళ్లి 2, 3 గంటల్లోనే స్వామి దర్శనం చేసుకుని రావొచ్చు. టీటీడీ ప్రస్తుత ఛైర్మన్ ఈ అంశాన్ని గతంలో ప్రస్తావించారు. దీన్నే తిరిగి అమలు చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. 30 ఏళ్ల క్రితం వరకూ సామాన్య భక్తుడు కూడా శ్రీవారి మూల విరాట్‌ను అత్యంత సమీపంలో అంటే కులశేఖరపడి వరకూ వెళ్లి దర్శనం చేసుకోవచ్చు. ప్రస్తుతం వీఐపీలు, రూ.10,500 దర్శనాలకు మాత్రమే ఇక్కడి వరకూ అనుమతిస్తున్నారు. తర్వాతి కాలంలో లఘు దర్శనం ఏర్పాటు చేశారు. దీని ప్రకారం గరుడాళ్వార్ సన్నిధి నుంచి జయవిజయులను దాటి స్నపన మండపం వరకూ వెళ్లి దర్శించుకునేవారు. అనంతరం దీన్ని కూడా రద్దు చేసి గరుడాళ్వార్ సన్నిధి నుంచి దర్శనం కల్పిస్తున్నారు. దీనికి మహా లఘుదర్శనంగా పేరు పెట్టారు. అయితే, భక్తులు మాత్రం లఘుదర్శనం కల్పించాలని కోరుతున్నారు. ఇలా చేస్తే దేవదేవుని సన్నిధిలో ప్రవేశించామన్న ఆనందానుభూతి కలుగుతుందని చెబుతున్నారు. దీన్ని పాలక మండలి పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టును రద్దు చేసి ప్రధాన ట్రస్ట్‌కే ఆ నిధులు తరలిస్తామని తెలిపారు. శ్రీవాణి పథకం మాత్రం కొనసాగుతుందని ఛైర్మన్ చెప్పారు. 'అన్యమతస్తులను వేరే చోటకు బదిలీ చేయాలని నిర్ణయం. శ్రీనివాస సేతును గరుడ వారధిగా పేరు పునరుద్ధరణ. తిరుమలలో రాజకీయాలు మాట్లాడితే కేసులు. నిత్యన్నదాన కార్యక్రమాన్ని మరింత మెరుగుపరుస్తాం. లడ్డూలోని నెయ్యి నాణ్యతను మరింత పెంచాలని నిర్ణయం. టీటీడీ ఉద్యోగులకు 10 శాతం బోనస్ ఇవ్వాలని నిర్ణయం. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని నిర్ణయం. టూరిజం శాఖ ద్వారా ఇచ్చే టికెట్లను రద్దు చేయాలని నిర్ణయం. టూరిజం శాఖ ఇచ్చే 4 వేల టికెట్ల రద్దుకు నిర్ణయం. టూరిజం శాఖ ఇచ్చే టికెట్లలో అవకతవకలు జరిగాయి. ఏఐ సహకారంతో సామాన్య భక్తులకు త్వరగా దర్శనం. ఏళ్ల తరబడి డంపింగ్ యార్డులో పేరుకున్న చెత్తను తొలగిస్తాం. తిరుపతిలోని స్థానికులకు ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం. శారదాపీఠం లీజు రద్దు చేసి స్థలం స్వాధీనం చేసుకుంటాం. ముంతాజ్ హోటల్స్ సంస్థకు గత ప్రభుత్వం ఇచ్చిన భూముల లీజ్ రద్దు. ప్రసాదాల తయారీ పోటుకు మరమ్మతులు చేయాలని నిర్ణయం.' చేసినట్లు ఛైర్మన్ పేర్కొన్నారు.

# వరంగల్‌కు మాస్టర్ ప్లాన్

**జయభేరి, వరంగల్, నవంబర్ 19:** వరంగల్ మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం లభించింది. దీంతో వరంగల్ అభివృద్ధి పరుగులు పెడుతుందని జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. అసలు మాస్టర్ ప్లాన్ అంటే ఏంటీ..వరంగల్ మహా నగరాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం లభించింది. నగర అభివృద్ధికి 1972లో తయారు చేసిన మాస్టర్ ప్లాన్ మాత్రమే ఇప్పటికీ అమల్లో ఉంది. ఈ నేపథ్యంలో కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా), గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) అధికారులు కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించారు. ఇది దాదాపు దశాబ్ధ కాలానికిపైగా ప్రభుత్వం వద్దే పెండింగ్‌లో ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో వరంగల్ మాస్టర్ ప్లాన్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు అర్ధ శతాబ్ధం తరువాత వరంగల్ మహా నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ అమలుకు నోచుకుంది. ఏ నగరానికైనా ప్రతి 20 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మాస్టర్ ప్లాన్ తయారు చేయాల్సి ఉంటుంది. భవిష్యత్తు అవసరాలు, చేపట్టబోయే ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలి. ఇలా వరంగల్ నగరానికి చివరగా 1972లో అప్పటి అవసరాల మేరకు మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. దాదాపు 52 ఏళ్లు దాటినా ఇప్పటికీ అదే ప్లాన్ అమలు అవుతోంది. గతంతో పోలిస్తే వరంగల్ నగర రూపురేఖల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. దీంతో కుడా అధికారులు విజన్ 2041తో 2013లోనే మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ప్రభుత్వం మారిపోవడంతో మాస్టర్ ప్లాన్ అంశం మరుగున పడిపోయింది. వరంగల్ నగరం స్మార్ట్ సిటీ, అమృత్, హృదయ్ లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఎంపిక కాగా.. గతంతో పోలిస్తే నగర జనాభా విపరీతంగా పెరిగింది. దీంతో 2013లో తయారు చేసిన మాస్టర్ ప్లాన్ ఆ తరువాత వివిధ కారణాల వల్ల కనుమరుగవగా.. 2018లో మాస్టర్ ప్లాన్ అంశాన్ని అప్పటి ప్రభుత్వ పెద్దలు తెరమీదకు తెచ్చారు. కుడా అధికారులు స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పనులు చేపడుతున్న 'లీ అసోసియేట్స్' అనే ప్రైవేటు ఏజెన్సీ సంస్థతో కలిసి.. మాస్టర్ ప్లాన్‌లో స్వల్పంగా మార్పులు చేర్పులు చేశారు. ఆ



తరువాత అభ్యంతరాలు స్వీకరించి, అందులో సాధ్యమైన వాటిని పరిష్కరించి 2018లోనే మాస్టర్ ప్లాన్‌కు తుది రూపు తీసుకొచ్చారు. చివరకు 2020 మార్చి 11న అప్పటి పురపాలక మంత్రి కేటీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మాస్టర్ ప్లాన్ ను ఆమోదిస్తూ సంతకం చేశారు. ఆ తరువాత ఫైల్ అప్పటి సీఎం వద్దకు వెళ్లగా.. మాస్టర్ ప్లాన్‌పై ప్రభుత్వం నుంచి అధికారిక ఆమోద ముద్ర పడలేదు.

దీంతో పదేళ్ల నుంచి కుడా మాస్టర్ ప్లాన్-2041 కాగితాల దశలోనే ఉండిపోయింది. కొన్నేళ్ల నుంచి మాస్టర్ ప్లాన్ ఆమోదానికి నోచుకోక సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. మాస్టర్ ప్లాన్‌ను విజన్ 2050తో తయారు చేయాలని ఆదేశించారు. దీంతో మాస్టర్ ప్లాన్‌లో మళ్లీ మార్పులు, చేర్పులు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కూడా మాస్టర్ ప్లాన్‌కు అమోదం తెలిపి, వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి అడుగులు వేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆదివారం కుడా మాస్టర్ ప్లాన్‌కు ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. కొన్నేళ్లుగా ఊరిస్తున్న ఈ అంశానికి తెరపడగా.. వరంగల్‌లో భారీ ప్రాజెక్టుల ఏర్పాటుకు అడ్డంకులు తొలగిపోయినట్లు అయ్యింది. కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ దాదాపు 1,805 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. దాని పరిధిలో హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లోని మొత్తం 19 మండలాలు, 181 గ్రామాలు, 3.3 లక్షల ఇళ్లు, 14 లక్షల వరకు జనాభా ఉంది. ఇదివరకు రూపొందించిన 'మాస్టర్ ప్లాన్-2041' లో వివిధ ప్రాజెక్టులు, నిర్మాణాలు, ఇతర భవిష్యత్తు అవసరాలకు అనుకూలంగా ఉండేందుకు మాస్టర్ ప్లాన్ ను 14 జోన్లుగా విభజించారు. అందులో రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్, మిక్స్‌డ్ యూజ్ జోన్, పబ్లిక్ యుటిలిటీస్ జోన్, పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్, గ్రోత్ కారిడార్-1, 2 రీక్రియేషన్ జోన్, విలేజ్ ఎక్స్పాన్షన్ జోన్, ట్రాన్స్ పోర్ట్ జోన్, అగ్రికల్చర్ జోన్, ప్రొటెక్టెట్ అండ్ అన్ డెవలపెబుల్ యూజ్ జోన్, హెరిటేజ్ కన్జర్వేషన్ జోన్ ఇలా మొత్తం 14 రకాల జోన్‌లుగా విభజించారు. ఇప్పుడు మాస్టర్ ప్లాన్‌కు ఆమోద ముద్ర పడటంతో.. ఇకనుంచి వరంగల్ నగర అభివృద్ధి ప్రణాళిక బద్ధంగా సాగే అవకాశాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

- సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్
- జిల్లా కలెక్టర్ మాను చౌదరి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 19 :**



ప్రైవేట్ వ్యాపారుల వద్దకు వెళ్లకుండా సన్నరకం వడ్లను మొత్తం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే సేకరించాలని సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్,జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరితో కలిసి గజ్వేల్ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు కొండపాక మండలం దుద్దెల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తేమ శాతం స్వయంగా పరిశీలించి రైతులతో నేరుగా, ఫోన్లో మాట్లాడి కొనుగోలు కేంద్రాల్లో వసతులను మరియు ఇబ్బందులను తెలుసుకున్నారు. పేమెంట్ వరి ధాన్యం సేకరించిన 2 రోజుల్లోనే పడుతుందని తెలుసుకొని అధికారులను అభినందించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దొడ్డు రకం మరియు సన్న రకం వడ్లు ఎంత శాతం వస్తున్నాయో తెలుకున్నారు.అనంతరం కలెక్టరేట్ లో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి జిల్లాలో వరిధాన్యం కొనుగోలు పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ వానాకాలం పంటలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నదని ఇప్పటికే 90 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం జిల్లాలోని 419 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చాయని అన్నారు.

ఇప్పటి నుండి నెల రోజులు ధాన్యం అధికంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు రైతులకు అందుబాటులో ఉంచి ధాన్యం వేగంగా కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు పంపించాలని తద్వారా రైతులకు త్వరగా పేమెంట్ అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యాన్ని పండించడానికి రైతులను ప్రోత్సహించిందని దాంతో రాష్ట్రవ్యాప్తంగా సన్న రకం వడ్లు అధికంగా పండాయని అన్నారు. జిల్లాలో 66 కేంద్రాల ద్వారా సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నందున ప్రైవేటు వ్యాపారుల వద్దకు పోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని 500 రూపాయల బోనస్ ను అదనంగా రైతులు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అగ్రిమెంట్ ఇచ్చిన మిల్లర్లతోపాటు డిపార్టర్ల నుండి రికవరీ త్వరగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. రైతులకు వాతావరణం పై ఎప్పటికప్పుడు సమాచారం అందించి వర్షా అవకాశాలు ఉంటే ధాన్యం తడవకుండా జాగ్రత్త పడేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, డిఆర్డిఓ జయదేవ్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**జయభేరి, ములుగు, నవంబర్ 19 :**

మండల కేంద్రమైన ములుగు గ్రామానికి చెందిన జాలిగామ నర్సింలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఏజెడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జుబేర్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తూర్పుంటి లక్ష్మణ్, కృష్ణ మహేష్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తాకటంతో హార్వెస్టర్ దగ్ధం



**జయభేరి, వర్గల్, నవంబర్ 19 :**

వరి కోసే యంత్రానికి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తాకటంతో మిషన్ దగ్ధమైంది.రైతులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం వర్గల్ మండలం వేలూరు గ్రామంలో ఉప్పరి రామస్వామి అనే రైతు తన పంట చేతికందడంతో అదే గ్రామానికి చెందిన శ్రీశైలం వరి కోత యంత్రంతో వరికోయిస్తున్నాడు. ఈ క్రమంలో విద్యుత్ తీగలు క్రిందకి ఉండడంతో యంత్రం పైభాగం తీగలను తాకింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనదారుడు క్రిందకి దూకి ప్రాణాలు కాపాడుకోగా యంత్రం దగ్ధమై భారీ నష్టాన్ని మిగిల్చింది. వెంటనే ఇరుగుపొరుగువారు విద్యుత్ అధికారులకు చెప్పడంతో విద్యుత్ సరఫరా ఆపేయగా రైతులంతా కలిసి తగలబడుతున్న యంత్రాన్ని నీరు పోసి మంటలారిపారు. యంత్రం పూర్తిగా దగ్ధం కావడంతో భారీ నష్టం వాటిలిందని యజమాని శ్రీశైలం బోరున విలపించాడు.




# నవోదయ దరఖాస్తుకు గడువు పొడిగింపు

**జయభేరి, వర్గల్, నవంబర్ 19 :**

జవహర్ నవోదయ వర్గల్ లో 20252026 విద్యాసంవత్సరానికి 9వ మరియు 11వ తరగతులలో ఖాళీగా వున్న సీట్లలో ప్రవేశానికి గాను అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే గడువు ఈ నెల 19 వ తేదీ తో ముగియనుండగా గడువును వారం రోజులు అనగా నవంబర్ 26 మంగళవారం వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ శ్రీ దాసి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, విద్యార్థుల అభ్యర్థన మేరకు గడువు పెంచారని ఆయన పేర్కొన్నారు.2025 2026 విద్యా సంవత్సరానికి గాను తొమ్మిదవ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షకు హాజరు కాబోయే అభ్యర్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ 01.05.2010నుండి 31.07.2012 తేదీల మధ్య జన్మించి ఉండవలెనని మరియు పదకొండవ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉమ్మడి మెదక్ జిల్లాలో చదువుతూ 01.06.2008 నుండి 31.07.2010 తేదీల మధ్యలో జన్మించి ఉండవలెనని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఏదేని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు ఉచితంగా www.navodaya.gov.in ద్వారా ఆన్ లైన్ లో 26.11.2024(మంగళ వారం) లోగా దరఖాస్తు చేసుకోవాలని రాజేందర్ కోరారు. అలాగే వారి తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి మెదక్ జిల్లాలోనిదై వుండాలని, రెండు తరగతుల ప్రవేశ పరీక్ష 08.02.2025 (శనివారం) న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక..



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 19 :**

ఉత్తరప్రదేశ్ లో డిసెంబర్ 10 నుంచి నిర్వహించే ఎస్జిఎఫ్ అండర్14 జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు జడ్పిహెచ్ఎస్ ఆర్ అండ్ ఆర్ విద్యార్థిని ఎస్ పవిత్ర ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సిఎచ్.ప్రశాంత్ తెలిపారు. ఇటీవల చేగుంటలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మెదక్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ద్వితీయ స్థానం సాధించడంలో ముఖ్య భూమిక పోషించి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ.కరీముద్దీన్, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, తదితరులు అభినందించారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

- సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 19 :**



గజ్వేల్ పట్టనంలోని ఇందిరాపార్క్ చౌరస్తా లో గల ఇందిరగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటి కపడా మఖాన్ నినాదంతో ప్రతి వ్యక్తి ఆర్థికంగా ఎదగడం కోసం ఎన్నో ప్రణాళికలు రూపొందించి భారతదేశ స్థితిగతులను మార్చిన ఉక్కుమనిషి స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకొని ఆమె విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందిరమ్మ పాలనలో ప్రతి గ్రామానికి రోడ్ల సౌకర్యం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణం దళితులకు భూ పంపిణీ వ్యవసాయానికి కావలసిన బోరు బావుల నిర్మాణ పథకాలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలు మార్చిన ఘనత స్వర్గీయ మాజీ ఇందిరాగాంధీ దేనని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కొనియాడారు ప్రైవేటీకంలో ఉన్న బ్యాంకులను జాతీయం చేసి 20 సూత్రాల పథకాలను ప్రవేశపెట్టి భారత దేశ ఆర్థిక వ్యవస్థను రూపురేఖలు మార్చిన ఘనత తనకే దక్కుతుందని తెలిపారు.

ఇందిరా గాంధీ చూపిన బాటలో రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా భారతదేశ కీర్తిని పెంపొందించారన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అండగా ఉండి సహకారం అందిస్తున్నారని నర్సారెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేపట్టి రైతులకు ఉచిత విద్యుత్తు రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ప్రస్తుతం వారి బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం పేరుతో ప్రజా పాలన కొనసాగిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పని చేయాలని నర్సారెడ్డి కోరారు అనంతరం ఇంద్ర పార్క్ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలకు ఆద్యురాలు ఇందిరా గాంధీ

- టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 19 :**



గజ్వేల్ పట్టణంలో మంగళవారం ఇందిర గాంధీ జయంతి సందర్భంగా గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తాలో ఇందిరాగాంధీ విగ్రహానికి టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో పూలమాలాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మెదక్ జిల్లా నుండి ఎంపీగా ప్రాతినిధ్యం వహించడం జిల్లా పారిశ్రామికంగా ఎంతగానో అభివృద్ధి చెందింది, అభివృద్ధికి పునాదులు వేసిన ఇందిరా గాంధిని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఎప్పుడు మరువబోరని అన్నారు. ఆమె కృషి వల్లనే నేడు అనేకమంది ఉపాధి పొందుతున్నారని పారిశ్రామిక అభివృద్ధిలో దేశం ఆర్థికంగా ముందు వరుసలో ఉంది అంటే అది ఇందిరాగాంధీ ఘనత అని కొనియాడారు. రాబోయే స్థానిక ఎన్నికలలో గజ్వేల్ నియోజకవర్గంలో ఎక్కువ స్థానాలను గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి కానుక ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం గజ్వేల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగరి రాజు, ములుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మొహమ్మద్ ఇక్బాల్,గోపాల్ రావు, కొమ్ము విజయ్ కుమార్, ఉప్పల ప్రవీణ్, కప్పర భాను ప్రకాష్ రావు, నాయిని తిరుపతి, శ్రవణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ ఫారుక్ జానీ, కాంగ్రెస్ జిల్లా అభ్యర్థి అనిల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జానీ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, ఫని దర్ చౌదరి, కన్నా యాదవ్ రాజిరెడ్డిపల్లి రాజు, ఆలీ భాష, సల్మాన్, నవీన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేత

**జయభేరి, కుకునూరుపల్లి :**



సిద్ధిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం ముద్దపూర్ గ్రామంలో ముదిరాజ్ కులదైవమైన పెద్దమ్మ పెద్దిరాజు ధ్వజ స్తంభం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుకు, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డికి ముద్దాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవీ రవీందర్, PACS వైస్ చైర్మన్ అమరేందర్, బచ్చలి మహిపాల్, నూనె కుమార్ యాదవ్ బారాస పార్టీ మండల అధ్యక్షులు, ముద్ధాపూర్ బారాస పార్టీ అధ్యక్షులు రిప్పల స్వామి , మరియు ముదిరాజ్ కులస్తులు , భిక్షపతి, ఉప సర్పంచ్ మంద మహేష్, వార్డ్ నెంబరు గౌడుగు కిషన్, భాస్కర్, బాలకృష్ణ, అదిరములు, గుండు నర్సింలు, ముద్దపూర్ గ్రామస్తులు కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని తన్నీరు హరీష్ రావుకి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# గ్రామపంచాయతి కార్మికుల జీతాలు విడుదల చేయడి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 19 :**

పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో గత మూడు నెలలుగా గ్రామపంచాయతీలలో నిధులు లేక మరియు నిధులు ఉన్న గ్రామపంచాయతీలో చెక్కులు పంపించిన కార్మికులకు మాత్రం వేతనాలు పడటంలేదని అన్నారు. నేటి రోజుల్లో రోజువారి ఖర్చులు పెరగడం వైద్యం ఖర్చులు పెరగడంతో గ్రామపంచాయతీ కార్మికులు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని గ్రామపంచాయతీ కార్మికులందరికీ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు బకాయి పడ్డ గ్రామ పంచాయతీల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, రంగా రెడ్డి, వెంకటచారి పాల్గొన్నారు.

# మహిళా వృద్ధుల ఆశ్రమంలో భోజనాలు



**జయభేరి, దేవరకొండ :**

మాదవరం సుకుమారి జయానందం రిటైర్డ్ టీచర్ హైద్రాబాద్ 90వ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో వృద్ధ మాతలకు మధ్యాహ్నం బిస్కెట్స్, భోజనాలు అందజేసినారు. మాతలు దాత సుకుమారి. జయానందం ని శతమానం భవతి అని దీవించినారు. ఈ కార్యక్రమంను ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించబడినది. అంకం చంద్రమౌళి మాట్లాడుతూ పుట్టినరోజు పెళ్లి రోజు వేడుకల రోజు అనవసరం ఖర్చు పెట్టకుండా బీదవారికి వృద్ధులకు మనకు తోచన సహాయం చేయడంలో ఉన్న ఆనందం మరొక దానిలో ఉండదని తెలియజేసినారు.ఆశ్రమం అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి మాట్లాడుతూ దేవరకొండ పెన్షనర్స్ సంఘం వారు తమ కుటుంబ సభ్యుల పుట్టినరోజుల సందర్భంగా ఆశ్రమం సందర్శించి భోజనాలు ఏర్పాటు చేయుటలో సహకరిస్తున్న దాతలకు, కార్యదర్శి చంద్రమౌళి లకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం కార్యవర్గం సభ్యులు మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, మోటమర్రి పురుషోత్తం కార్యవర్గం సభ్యులు, ఆశ్రమం కార్యవర్గం పాలుగోని దాతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి,సంతోషం వ్యక్తం చేసినారు.



## జిల్లాలో దళితులకు రక్షణ ఏది..?

■ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 19 :**

సిద్దిపేట జిల్లాలో రోజు రోజుకు ఎస్సీ ఎస్టీలపై అత్యాచారాలు పెరుగుతున్నదున సిద్ధిపేట జిల్లాను ఎస్సీ ఎస్టీపివో 'ఏ చట్టం ప్రకారం అట్రాసిటిలు జరిగే ప్రాంతంగా గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ లో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ఏదో ఒక గ్రామంలో నిత్యం ఎస్సీ, ఎస్టీ ల పై కులం పేరుతో అవమానాలు అత్యాచారాలు, కుల దూషణలు. సాంఘిక బహిష్కరణలు, హత్యలు, అత్యాచారాలు, భూముల ఆక్రమణలు నిత్యకృత్యంగా మారాయన్నారు. ఇటీవల కాలంలో జగదెవ్పూర్ మండలం తిమ్మాపూర్, సిద్దిపేట రూరల్ మండలం పెద్ద లింగారెడ్డి పల్లిలో సామాజిక బహిష్కరణలు, మర్కుక్ మండలం శివారు వెంకటపూర్, సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపూర్ లో దేవాలయాల ప్రవేశం నిరాకరించి వివక్షతను పాటించరన్నా రు.కులాంతర వివాహల జంటలకు రక్షణ లేదు. ఎస్సీ, ఎస్టీ బాలికల పై సాముహిక అత్యాచారాలు పెరుగుతున్నాయన్నారు. జగదేవపూర్ మండలం రాయవరం గ్రామానికి చెందిన దళిత యువతి పై సాముహిక అత్యాచారం, హుస్నాబాద్ ప్రాంతంలో గిరిజన యువతి లాడవత్ కల్పన పై అత్యాచారం, హత్య జరిగిదన్నారు. భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబెద్కర్ విగ్రహాలను గ్రామ నడిఒడ్డున పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ అడ్డుకుంటున్నారన్నారు. దౌ ల్తాబాద్ మండలం గువ్వ లేగి, మందాపూర్, గజ్వేల్ మండలం గిరిపల్లి తదితర గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటును అడ్డుకుంటున్నారన్నారు. దళితులు తిరగబడి విగ్రహాలు ఏర్పాటు చేసుకొవాల్సిన పరిస్థితి నెలకొన్నదని. ఈ నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989 సెక్షన్ 17 ప్రకారం అత్యాచారాలు జరిగి ప్రాంతాలుగా గుర్తించి ప్రకటించాలని కోరారు. ఎస్సీ, ఎస్టిల పై అత్యాచారాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రతినెల క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక పథకాలను అమలు చెసి ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలని, ప్రతీ నెల జిల్లా డివిఎంసి సమావేశాన్ని నిర్వహించి అత్యాచారాలను సమీక్షించి చర్యలు తీసుకో వాలని, డివిజన్, మండల స్థాయి లో చట్టం ప్రకారం మానిటరింగ్ కమిటీలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వుషు పోటీలలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు



**జయభేరి, పరవాడ:**

గత నెలలో స్కూల్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి వుషు పోటీలలో పాల్గొని బంగారు పతకాలు సాధించిన రాహుల్ మిస్త్రీ,వి.సంజయ్,సి.హెచ్ .సహజ్ లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనచున్నారని ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి తెలిపారు.జాతీయ స్కూల్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 21 నుండి 26 వరకు జమ్మూ లో జరుగుచున్నవి అని అన్నారు.ఈ సందర్భంగా సంస్కృతి గ్లోబల్ స్కూల్ సీఈఓ కె. నిశాంత్ కోచ్ రమ్య ను మరియు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**జయభేరి, దేవరకొండ :**

శీతాకాలం సమీపిస్తుండడంతో చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న అనాధలకువీధివిక్రయదారులకు వృద్ధులు మహిళలకు లయన్స్ సభ్యుడు శివ కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ శీతాకాలంలో చలి నుండి కాపాడడం కోసం దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. పేదవారి ఆకలి తీర్చడంతో పాటు వారికి ఆసరాగా నిలవడం లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు లయన్స్ సభ్యుల జన్మదినాలు వివాహ వార్షికోత్సవ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శివకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి వేలాదిమందికి మందులను అందజేసి కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ సేవ కోసం ఎదురు చూస్తున్నారని వాటిని ఏడాది కాలంలో పూర్తిచేసి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడం కోసం తమ సారథ్యంలో ముందుకు వెళ్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, పగిడిమర్రి శ్రీనివాసులు, వనం శ్రీనివాసులు, దినేష్, లకుమారపు మల్లయ్య, ఏలే కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి సబ్ స్టేషన్ పరిదిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కండ్లకోయ సాయి గీతా ఆశ్రమం 33 కేవీ ఫిడర్ మరమ్మతు పనుల కారణంగా ఉదయం 11:00 గం.ల నుండి సాయంత్రం 4:00 గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ తెలిపారు. విద్యుత్ నిలిపివేత ప్రభావిత ప్రాంతాలైన ప్రెస్టీజ్ పార్క్, అంతమ్ విల్లాస్, పోలీస్ ట్రెనింగ్ సెంటర్, మై పి విల్లాస్, కెవి రెడ్డి నగర్, అంతమ్ విస్టా, ఆనంద్ రెడ్డి గోడౌన్స్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ పేర్కొన్నారు.

# ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు

■ జూనియర్ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దు

■ గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి

**జయభేరి, ములుగు, నవంబర్ 19 :**




తోటి విద్యార్థిని విద్యార్థులను మరియు జూనియర్లను ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ములుగు మండలం లక్ష్మక్కపల్లి ఆర్వీఎం మెడికల్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి గజ్వేల్ ఏసిపి మాట్లాడారు..తోటి విద్యార్థిని విద్యార్థులను మరియు జూనియర్లను ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురిచేయడం విద్యార్థి లక్ష్యం కాదని తెలిపారు.



సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సీనియర్లు ఆదేశించినప్పటికీ, ఫ్రెషర్లు తమ ఇష్టానికి వ్యతిరేకంగా ఏదైనా చేయడం మానుకోవాలని, విద్య సంస్థల యజమానులకు పిర్యాదు చేయాలన్నారు. యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలని తెలిపారు. ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని, పిల్లలు తల్లిదండ్రులు మంచి పేరుప్రతిష్టలను తేవాలి అని కోరారు..ఈ కార్యక్రమంలో మెడికల్ చైర్మన్ డాక్టర్ యాకయ్య, ప్రొఫెసర్ డాక్టర్లు, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వం కోల్పోయాం మాకు న్యాయం చేయండి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 19 :**



కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు.. కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడ్యాల గ్రామస్తులు తమకు ప్యాకేజీలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని మంగళవారం ములుగు ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో అనర్హులైన చాలామందికి ప్యాకేజీలు ఇండ్లు ఇచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే ప్యాకేజీలు ఇండ్లు ఇప్పిస్తున్నారని వారు తెలిపారు. న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా మాకు రావాల్సిన ప్యాకేజీలు ప్రభుత్వం అందించాలని వేడుకున్నారు. గ్రామం ఖాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము ఖాళీ చేశామని అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదని వారు అన్నారు గ్రామంలోని పెద్దమనుషులు మాకు న్యాయం మమ్మల్ని కొండపోచమ్మ సాగర్లో ముంచారని బాధితులు వాపోయారు ఇప్పటికైనా మాకు న్యాయబద్ధంగా ప్యాకేజీలు ఇప్పించాలని ఎమ్మార్వోతో గోడు వెళ్లబుచ్చుకున్నారు.

పై అధికారుల దృష్టికి తీసుకెళ్తా ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి, ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ మీకు న్యాయంగా రావలసిన ప్యాకేజీలు ఇప్పిస్తామని ఈ విషయమై పై అధికారులతో మాట్లాడుతానని చెప్పారు.నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చానని మీ బాధలు మాకు తెలుసు అని గ్రామంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇప్పిస్తామని ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి భరోసా ఇచ్చారు...

# రైతు, కార్మికుల సమస్యలుపై చేపట్టే మహా ధర్నాని విజయవంతం చెయ్యండి

■ రైతు సమస్యలు కేంద్రం వెంటనే పరిష్కరించాలి సీఐటీయూ డిమాండ్

**జయభేరి, పరవాడ:**



కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు, కార్మికుల సమస్యలు పట్టడం లేదని ప్రజలకు వ్యతిరేకమైన విధానాలు అమలు చేస్తుందని కార్పొరేట్లకు లొంగి కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని మండల సీఐటీయూ ఆరోపణ చేసింది అదే దారిలో రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అదే విధానాల అమలు చేస్తున్నాయని అందుకని ఈనెల 26వ తారీఖున అనకాపల్లి నెహ్రూ చౌక్ వద్ద చేపట్టబోయే మహా ధర్నా కార్యక్రమంను జయప్రదం చేయాలంటూ మంగళవారం పరవాడ గ్రామంలో సమావేశాలు సిఐటియూ నిర్వహించింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకు 26,000 నిర్ణయించి అమలు చేయాలని, కార్మికులకు నష్టమైన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, 2021 లో రైతాంగం చేసిన పోరాటాల ఫలితంగా మూడు రైతు నల్ల చట్టలు రద్దు అయ్యాయి. డాక్టర్ ఎం ఎస్ స్వామనాధం సిఫారసులు ప్రకారం సి.2+50 సూత్రాన్ని అమలు చేయడం లేదు. రైతులు చేసిన అప్పులు తీర్చలేక తట్టుకోలేక ఆత్మహత్య చేసుకునేటటువంటి పరిస్థితి కూడా ఏర్పడుతుంది. రైతులు పండించిన పంటకు ఉత్పత్తి ఖర్చు కుటుంబ శ్రమ విలువకు మరో 50% కలిపి కనీసం మద్దతు ధర చట్టం చేయాలి.

> **కార్మికులకు కనీస వేతనం నెలకు 26,000 నిర్ణయించి అమలు చేయాలని, కార్మికులకు నష్టమైన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, 2021లో రైతాంగం చేసిన పోరాటాల ఫలితంగా మూడు రైతు నల్ల చట్టలు రద్దు అయ్యాయి. డాక్టర్ ఎం ఎస్ స్వామనాధం సిఫారసులు ప్రకారం సి.2+50 సూత్రాన్ని అమలు చేయడం లేదు. రైతులు చేసిన అప్పులు తీర్చలేక తట్టుకోలేక ఆత్మహత్య చేసుకునేటటువంటి పరిస్థితి కూడా ఏర్పడుతుంది.**

కౌలు రైతులకు యజమాని సంతకం లేకుండా గుర్తింపు కార్డులు రుణ సౌకర్యం అమలు చేయాలి. రైతులకు వ్యవసాయ కార్మికులకు ప్రతినెల పదివేల రూపాయలు పెన్షన్ గా ఇవ్వాలి. రైతుల పంటకు రుణమాఫీ చేయాలి కేరళ వామపక్ష ప్రభుత్వం తరహా దేశవ్యాప్తంగా రుణం విమోచన చట్టం చేయాలి. విశాఖ డైరీ తగ్గించిన ఆవు పాలు ధర వెంటనే పెంచాలి రైతులు బోనస్ చెల్లించాలి. 2022 విద్యుత్తు సవరణ చట్టం రద్దు చేయాలి ఫ్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని రద్దు చేయాలి. జిల్లాలో మూసేసిన షుగర్ ఫ్యాక్టరీలు వెంటనే తెరిపించాలి. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలి. ఉపాధి హామీ పథకంలో 600 కూలి, 200 వందల రోజులు పని కల్పించాలి. పెరుగుతున్న నిత్యవసర ధరలు తగ్గించాలి. విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి. ప్రజలపై విద్యుత్ వారాల మోపదు. రైతులకు పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు వెంటనే చెల్లించాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ను రెగ్యులర్ చేయాలి. ఈ కార్యక్రమంలో కర్రి నాయుడు, దూళి దేవుడు, పి వెంకట్రావు, పైల అప్పారావు, వై అప్పారావు, ముత్యాలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ తో రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల భేటీ

**జయభేరి, పరవాడ:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి పార్టీ అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారితో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు మంగళవారం ఉదయం భేటీ అయ్యారు. తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మాజీ సియం జగన్మోహన్ రెడ్డి కలిసి పెందుర్తి నియోజకవర్గంలో రాజకీయపరమైన అంశాలపై సుమారు గంట పాటు రానున్న రోజుల్లో నియోజకవర్గలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై వై.ఎస్ జగన్ పలు సూచనలు చేస్తూ పార్టీ నాయకులుకు, కార్యకర్తలుకు మరియు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలంటూ ఇరువురు భేటి కొనసాగింది.ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల గురించే నిత్యం పరితపించే జగనన్న మళ్లీ నూతన ఉత్సాహంతో కనిపించారన్నారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్లో వైస్సార్సీపీకి మంచి రోజులు వస్తాయని అని అన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న ఆధ్యాత్మిక ఆరోపణలు దురదృష్టకరమన్నారు. కేంద్రం జమిలి ఎన్నికలు బిల్లు ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వై.సి.పి మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. అలాగే వై.సి.పి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుడి ముత్యాల నాయుడు, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ తో సమన్వయం చేసుకుంటూ వచ్చే జమిలి ఎన్నికల్లో విజయం దశగా అడుగులు ముందుకు వేయాలని సూచించారు. వైసిపి చేసిన మంచిని ప్రజలెవరూ మర్చిపోలేదని, తాను ఎక్కడికి వెళ్ళినా జగనన్న అందించిన సంక్షేమం, మంచి పాలనపై ప్రజలు ఇప్పటికీ తనపై ఆధరణ చూపిస్తున్నారన్నారు.ఇప్పటికే రాష్ట్రం లో ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అధికారం లో లేని లోటు కనిపిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయమని వారు స్పష్టం చేశారు.

## సాయి సన్నిధిలో పూజలు



**జయభేరి, చింతపల్లి :**

షిరిడి సాయి భక్త ఐక్యవేదిక హైదరాబాద్ తెలంగాణ ఆధ్వర్యంలో నవంబర్ 27న హైదరాబాద్ లో తెలంగాణా సాయి ఆలయ నిర్వాహకులచే నిర్వహించే కార్యక్రమం గురించి సాయి భక్త కోర్ కమిటీ ఆలయాల చైర్మన్లు చింతపల్లి సాయి సన్నిధికి విచ్చేసి సాయిబాబా ఆశీస్సులు తీసుకొని అంతేగా పూజ నిర్వహించినారు హైదరాబాద్ లో జరిగే సమావేశం గురించి కార్యాచరణ నిర్వహణ సమావేశం నిర్వహించినారు. ఆలయం అధ్యక్షులు మంచి కంటి ధనంజయ, శ్రీనివాస్ వచ్చిన వారికి శాలువాలతో సత్కారం చేసినారు.

# ఉక్కు మహిళ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల

■ నివాళులు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జయభేరి, దేవరకొండ :



భారత ఉక్కు మహిళ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమె 1966 జనవరి 24న మొదటిసారిగా ప్రధానమంత్రి బాధ్యతలను స్వీకరించి దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించింది. నేటివరకు కూడా మరో మహిళ ఆ స్థానాన్ని చేపట్టలేదు అన్నారు. ఇందిర ప్రధాన మంత్రి అయ్యే నాటికి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు ఏమంత సజావుగా లేవు. అంతర్గత కుమ్ములాటలు అప్పుడే ప్రారంభమయ్యాయి. పార్టీలో మొరార్జీ దేశాయ్ లాంటి వారు అసమ్మతివాదులుగా తమ గళాన్ని వినిపించారు. ప్రధాన మంత్రి పదవికి జరిగిన పోటీలో ఇందిరా గాంధీ మొరార్జీ దేశాయ్ ను అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి కామరాజ్ మద్దతుతో సిండికేట్ సహాయంతో 355169 ఓట్లతో ఓడించి దేశ 3వ ప్రధాన మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టింది. మొరార్జీ దేశాయ్ ఇందిరను మూగ బొమ్మ (గూంగీ గుడియా) గా అభివర్ణించాడు. అయితే అది సరైనది కాదని ఇందిర ముందు తన చర్యల ద్వారా నిరూపించుకుంది అన్నారు. ఆమె ధైర్యం, సమయస్ఫూర్తితో చర్యలు గైకొనే రీతి, ఆమెను ఎన్నో సంవత్సరాలు ప్రధాని పదవిలో ఉండేటట్లు చేసాయి అన్నారు. ఆమె ప్రధాని పదవిని చేపట్టేవరకు ఆమె తన చర్యలను తన ఆలోచనలను బహిరంగపరచలేదు. స్త్రీ శక్తిని తక్కువగా అంచనావేసే ఆ రోజుల్లో ఒక మహిళ ప్రధానమంత్రిగా అంత పెద్ద దేశాన్ని, అంతమంది ప్రజలను, తనకున్న తక్కువ అనుభవంతో ఎలా పరిపాలిస్తుందో ప్రపంచం మొత్తం గమనిస్తోంది. వారందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ ఆమె కొద్ది కాలంలోనే తన సమర్థతను నిరూపించుకుంది అన్నారు.

ఆమె ప్రధానిగా బాధ్యతలను స్వీకరించిన కొత్తలోనే అధికార యంత్రాంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురాబోతున్నట్లుగా ప్రకటించింది. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, కొత్త పద్ధతులను చేపట్టబోతున్నట్లు, ఇది పాత సాంప్రదాయ పద్ధతులకు, నవీన భావాలు గల యువతరానికి జరిగే పోరాటంగా ఆమె చెప్పింది అన్నారు. సామాన్యుని అండ రాజకీయనేతలకు ఎంత ముఖ్యమో ఆమెకు తెలుసు. అందుకే తాను కార్యాలయానికి వెళ్ళే ముందు దేశం నలుమూలల నుండి తనను కలవడానికి వచ్చే ఎంతో మంది ప్రజలను కలసి వారి సమస్యలను వినేది. వారిచ్చే వినతులను స్వీకరించేది. వాటిని అంతటితో వదిలెయ్యకుండా వాటికి తగ్గ చర్యలను తీసుకోవల్సిందిగా వెంటనే ఆదేశాలిచ్చేది అని అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.

భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ 1976లో బంజారాలను పేదరికం నుంచి విముక్తులను చేసి అపారమైన ఆర్థిక, రాజకీయ అవకాశాలను కల్పించి షెడ్యూల్ తెగల (ఎస్టీ) జాబితాలో చేర్చారని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, PACS చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు యూనూస్,మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, తిప్పర్తి రుక్మా రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీరందాస్ కృష్ణయ్య, మాజీ ఎంపీపీలు జాని యాదవ్,బిక్కు నాయక్, గోవింద్ యాదవ్, పార్వతి చందు నాయక్,శుక్కు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీలు బుజ్జి లచ్చీరామ్ నాయక్,యుగంధర్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ భూదేవి సైదులు ,మాజీ సర్పంచులు పాప నాయక్,రమేష్ నాయక్, రంగయ్య గౌడ్,గడ్డం వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ ముత్యాల చంద్ర శేఖర్, మహా లక్ష్మయ్య, సురేందర్,కొండల్,అశోక్ గౌడ్,యువ నాయకులు సాయి రాథోడ్, బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, తహసీల్దార్ సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లి కాని ప్రసాద్ లే టార్గెట్ గా మోసాలు

జయభేరి, ఏలూరు, నవంబర్ 19:

తల్లిదండ్రులు లేని పిల్ల బాబూ.. ఎన్నో కష్టాలు పడింది. మీ ఇంటి కెళ్లాక అయినా సుఖపడుతుంది.' అని కన్నీళ్లు పెట్టుకుంటారు. ఇదంతా నమ్మిన వారిని నట్టేట ముంచేస్తారు. పెళ్లి కాని ప్రసాదులే టార్గెట్ గా తెలివిగా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ తరహా ఘటనలో ప.గో జిల్లాలో ఇటీవల ఎక్కువవుతున్నాయి. ఇప్పటి వరకూ అందిన ఫిర్యాదులపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ అక్క, ఓ బావ, అన్న, వదిన.. ఆపై అత్తమామలు.. ఆడపడుచు.. వీరంతా ఓ కుటుంబంగా ఉంటారు. తల్లిదండ్రులు లేని ఆ పేద యువతికి మంచి సంబంధం చూసి పెళ్లి చేయాలని చూస్తారు. అవసరమైతే ఎదురు డబ్బు ఇచ్చే వ్యక్తికి వివాహం చేయాలని ప్రయత్నిస్తుంటారు. ఇది నిజమని నమ్మిన వారి నుంచి రూ.లక్షల్లో వసూలు చేసి కనపడకుండా పోతారు. పెళ్లి కాని ప్రసాదులనే ఈ ముఠా లక్ష్యంగా చేసుకుంటుంది. వారి నుంచి డబ్బులు వసూలు చేసి పరారవుతున్నారు.కొన్ని సామాజికవర్గాల్లో పెళ్లీడు ఆడపిల్లలు తక్కువగా ఉండడంతో అవివాహిత యువకుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పెళ్లి సంబంధాలు దొరక్క విసిగిపోయిన వీరు.. దూర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల్లో పేదింటి యువతులకు ఎదురుకట్నం ఇచ్చి మరీ వివాహం చేసుకునేందుకు ముందుకొస్తున్నారు. వీరి బలహీనతనే ఆసరాగా చేసుకున్న కొందరు మోసాలకు పాల్పడుతున్నారు. ఈ పరిణామాన్ని సొమ్ము చేసుకునేందుకు నకిలీ పెళ్లి ముఠాలు సైతం పుట్టుకొచ్చాయి. రాయలసీమలోని హిందూపురానికి చెందిన ఓ వ్యక్తికి 40 ఏళ్లు దాటాయి. ఆ ప్రాంతంలో వధువు కోసం వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో మధ్యవర్తులను సంప్రదించగా భీమవరానికి చెందిన అగ్రవర్ణ పేదింటి యువతి ఉందని ఆయనకు సమాచారం పంపారు. ఆ వ్యక్తి భీమవరం వచ్చి మధ్యవర్తులను కలవగా.. యువతి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుని పెళ్లి చేసుకుని తీసుకెళ్లవచ్చని చెప్పి.. రూ.4.50 లక్షలు దండుకున్నారు.పెళ్లి చేసుకుని సొంతూరికి తీసుకెళ్లగా.. 2 రోజులకే అనారోగ్యమంటూ నాటకమాడింది. వారం తర్వాత తమ వారిని చూసొస్తామంటూ పట్టుబట్టడంతో భర్త ఆమెను భీమవరం తీసుకొచ్చాడు. రైల్వే స్టేషన్‌కు వచ్చాక మాయమాటలు చెప్పి కనిపించకుండా పోయింది. దీంతో మధ్యవర్తులకు ఫోన్ చేయగా.. మోసపోయినట్లు తేలింది. ఈ క్రమంలో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.అటు, ధర్మవరానికి చెందిన ఓ యువకుడు సైతం ఇదే తరహాలో రూ.3 లక్షలు మోసానికి గురయ్యాడు. అలాగే, సత్యసాయి జిల్లా కొత్తచెరువుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నుంచి రూ.8 లక్షలు తీసుకుని కుచ్చుటోపీ పెట్టారు. కర్ణాటకలోనూ బాధితులు ఈ ముఠాల బారిన పడినట్లు తెలుస్తోంది. కొందరు నకిలీ వధువులైతే అత్తింటికి వెళ్లిన వెంటనే రాత్రికి రాత్రే నగదు, నగలతో పారిపోతున్నారు. ప.గో జిల్లా నవుడూరుకు చెందిన ఓ మహిళ ఈ ముఠాలో అక్క పాత్ర పోషిస్తోంది. ఇదే మండలానికి చెందిన ఓ పాల వ్యాపారి అన్న, బావగా నటిస్తున్నాడు. భీమవరంలో అత్తమామలు, తాడేపల్లిగూడెంలో ఆడపడుచు పాత్రధారులు ఉన్నారు. వీరంతా మాయమాటలతో కన్నీటిగాథలు చెప్పి పెళ్లి కాని వారి నుంచి డబ్బులు దోచేస్తున్నారు. అయితే, వివాహమైన కొద్దిరోజులకు కానీ తాము మోసపోయామన్న సంగతి వరులకు తెలియడం లేదు. ఈ తరహా మోసాలపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

# అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

■ మంద సంపత్ కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

జయభేరి, హన్మకొండ, నవంబర్ 19:




మంగళవారం హనుమకొండ జిల్లా కు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆయా ప్రజా సంఘాల, పార్టీ నాయకులని అర్ధరాత్రి ఒంటిగంట నుండే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ముఖ్యంగా గత ప్రభుత్వం సొంతింటి కళ అనే పేరుతో డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్ల నిర్మాణం బాలసముద్రం లోని 10 66 సర్వే నంబర్ లో జరిగింది. గత 40 సంవత్సరాలుగా జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్, న్యూ శాయంపేట లలో దళిత భూములలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసె వాసుల స్థలాన్ని ఖాళీ చేయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఇప్పటికీ 10 సంవత్సరాలు కావస్తున్న వారికి పంపిణీ చేయలేదు.

పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం, బిఆర్ఎస్ పార్టీల నాయకులు తో పాటు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మిగతా సంఘాల నాయకులు రిలే నిరాహార దీక్షలు, అనేక రకాల నిరసన పోరాటాలు చేసినారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న ఇప్పటివరకు ఆరు గ్యారెంటీ ల పేరుతో కాలయాపన చేస్తూ ఇందిరమ్మ కమిటీలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అంటూ లబ్ధిదారుల ఎంపిక చేయలేదు.

నిర్మాణం చేపట్టిన ఇండ్లు ప్రారంభం చేయకపోవడం వలన ప్రతిపక్షాల నాయకుల ఆందోళన పోరాటాలను నిర్వహిస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం, సీఎం పర్యటన సందర్భంగా చాలా దుర్మార్గమైన చర్య అని వెంటనే ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని కోరుతున్నాము. వెంటనే బాలసముద్రంలోని డబుల్ బెడ్ రూమ్ న్యూ శాయంపేట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ యొక్క అరెస్టు చేసిన వారిలో బిఆర్ఎస్,యూత్ జిల్లా కార్యదర్శి సొరం రఘు, ఆర్ పి ఐ నాయకులు ఎర్ర చంద్రమౌళి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ గ్రీన్ ఫీల్డ్ ల్యాండ్ నాయకులు రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా విజయోత్సవాలతో కాంగ్రెస్‌కు మైలేజ్..?

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 19:



గట్టిగా పోరాడాం. ఎదురేలేదన్న బీఆర్ఎస్‌ను ఓడించాం. కానీ అధికారంలోకి వచ్చాక అదే బీఆర్ఎస్ విమర్శలను గట్టిగా తిప్పికొట్టలేకపోతున్నాం. పవర్‌లోకి వచ్చిన పది నెలల్లోనే ఎంతో చేశాం. అయినా అనుకున్నంత మైలేజ్ రావడం లేదు. దీనంతటికి కారణం ఏంటన్నదానిపై చర్చోపచర్చోలు జరుపుతుందట కాంగ్రెస్ ప్రభుత్వం. ఎంతో చేస్తున్నా.. అది చెప్పుకోవడంలో వెనుకబడిపోతున్నామని భావిస్తున్నారట సీఎం రేవంత్‌రెడ్డి. ఆరు గ్యారెంటీల నుంచి మొదలు ప్రభుత్వ పరంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నా వాటిని జనంలోకి తీసుకెళ్లడంలో ఎందుకో సక్సెస్ కావడం లేదని మధన పడుతున్నారట. అధికారంలో ఉన్నా చాలా విషయాల్లో పైచేయి సాధించలేకపోతున్నామని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి. మరీ ముఖ్యంగా ప్రతిపక్షాలతో పోలిస్తే జనానికి చేరువవ్వడంలో వెనుకబడిపోయామని ఫీల్ అవుతున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ పరంగా ఎంతో చేస్తున్నా అది వెళ్ళాల్సినంత ఎక్కువగా ప్రజల్లోకి వెళ్ళడం లేదన్న భావనలో ఉన్నారట. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే కొన్ని అమలు చేస్తున్నా..ప్రతిపక్షాలు మాత్రం తప్పుడు ప్రచారం చేస్తూ జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని భావిస్తోందట తెలంగాణ ప్రభుత్వం.మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, వరి పంటకు 500 రూపాయల బోనస్ వంటి హామీలన్నీ ఇప్పటికే అమలవుతున్నాయని చెప్తోంది కాంగ్రెస్. ఇక మహిళా సంఘాలకు దాదాపు 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ఇచ్చామంటున్నారు. విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయడంతో పాటు ప్రతి నియోజకవర్గానికి ఓ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభిస్తున్నారట. ఈ ఏడాది కాలంలో దాదాపు 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పుకుంటున్నారు. కానీ ఇవేవీ ప్రజల్లోకి వెళ్లడం లేదని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి.ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షలలోపు రైతు రుణాలను మాఫీ చేశామంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. కానీ ఇంకా చాలా మందికి రైతు రుణమాఫీ కావాల్సి ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. 80శాతం మంది రైతులకు రుణమాఫీ అయిందని.. మెజార్టీ రైతులకు రుణమాఫీ జరిగినా..అనుకున్నంత మైలేజ్ రాలేదన్న భావనలో ఉందట ప్రభుత్వం. ఇక త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తారట. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3వేల 500 ఇళ్ల చొప్పున మంజూరు చేసేందుకు నిర్ణయం తీసుకోగా.. ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడికి 5 లక్షల రూపాయలను చెల్లించేందుకు నిధులను కూడా సిద్ధం చేస్తున్నారట. రైతు భరోసా విధివిధానాలపై క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్ట్ ఇవ్వగానే ఎకరాకు ఏడాదికి 15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామంటున్నారు. ఇక మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు 2500 రూపాయల ఇచ్చేందుకు కూడా గైడ్ లైన్స్ రెడీ అవుతున్నాయట. కానీ ఈ విషయాలన్నీ ప్రజల్లోకి వెళ్లడం లేదని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి.ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా 26 రోజుల పాటు పెద్దఎత్తున విజయోత్సవాలు జరపాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రజా విజయోత్సవాల్లో ఏడాది పాలనలో అమలు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రచారం చేయాలని భావిస్తున్నారు. ఆరు గ్యారెంటీల్లో 90 శాతం హామీలను అమలు చేశామని చెప్పడంతో పాటు మిగతా హామీలను కచ్చితంగా అమలు చేస్తామని భరోసా ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారట. మరి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల ప్లానింగ్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.




# అర్ధరాత్రి అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

■ మడికొండ ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు
■ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు
■ విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి పెదవి విప్పాలి

జయభేరి, పరకాల, నవంబర్ 19:

తెలంగాణ రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని ఉద్యమలు చేస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేయిస్తుందని ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్ అన్నారు. హనుమకొండ జిల్లాలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మమ్మల్ని పరకాల పట్టణంలో అర్ధరాత్రి ఇండ్లలో నిద్రిస్తున్న మమ్మల్ని ముందస్తు అరెస్టులు చేసి పరకాల పోలీస్ స్టేషన్ కి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేకమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు నోరు విప్పలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అద్దె భవనంలో ఉంటున్నారు. అద్దె భవనాల యజమానులు అద్దె చెల్లించక పోవడంతో తాళలు వేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు అలాగే రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. మీరు ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాలను కొనసాగిస్తాం అని అన్నారు.

# చలో హన్మకొండ

■ సిఎం సభకు బైలెల్లిన కాంగ్రెస్ నాయకులు



జయభేరి, పరకాల, నవంబర్ 19:

హన్మకొండ జిల్లాకు నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా పరకాల శాసనసభ్యులు మన ప్రియతమ నాయకులు గౌరవ రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశానుసారం హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే ఇందిరా మహిళా శక్తి భారీ బహిరంగ సభకు 2వ వార్డు నాయకులు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు మోహన్, బొచ్చు రవి, బొచ్చు జితేందర్, ఒంటేరు వరుణ్, బొచ్చు జెమిని, బొచ్చు రవికుమార్, బొచ్చు అనిల్, జూపాక కిషన్, బొచ్చు నాగరాజు, కొలేపాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నుంచి మహిళలకు ఫ్రీ బస్సు



జయభేరి, నెల్లూరు, నవంబర్ 19:

ఈనెల 20వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు భేటీకానుంది.ఈ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ.. ప్రత్యేక మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. వాలంటీర్లు, 108 ఉద్యోగుల అంశం, పథకాల అమలుపైన నిర్ణయం తీసుకోనున్నారు. సోషల్ మీడియాలో అసభ్య సందేశాల నిరోధానికి ప్రత్యేకంగా తీసుకొచ్చే చట్టానికి కేబినెట్ ఆమోదముద్ర వేయనున్నట్లు సమాచారం. ఈనెల 22 వరకు అసెంబ్లీ కొనసాగనుంది. సభలో ఆమోదించాల్సిన బిల్లులపైన.. మంత్రివర్గ భేటీలో నిర్ణయం తీసుకోనున్నారు. దీంతో పాటు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల నిరోధానికి వీలుగా ప్రత్యేక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇందు కోసం కొత్త చట్టం తీసుకురావటంతో పాటుగా ప్రత్యేక స్టేషన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. మహిళలను కించ పరిచేలా ఎవరైనా పోస్టులు పెడితే కఠిన చర్యలకు వీలుగా ఈ చట్టం తీసుకురానున్నారు. పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపైనా మంత్రివర్గం చర్చించనుంది. వాలంటీర్ల కొనసాగింపు అంశం పైనా సస్పెన్స్ కొనసాగుతోంది. ఐదు నెలలుగా వారికి విధులు కేటాయించలేదు. వేతనాలు ఇవ్వలేదు. బడ్జెట్ లోనూ ఎలాంటి కేటాయింపులు చేయలేదు. ఇప్పటికే వాలంటీర్లు ఆందోళన చేస్తున్నారు. వాలంటీర్లకు స్కిల్ శిక్షణ ఇచ్చి అవసరం మేర వారి సర్వీసులను గ్రామ, పట్టణ ప్రాంతాల్లో వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా సూపర్ సిక్స్ హామీల పై వైసీపీ విమర్శలు చేస్తున్న సమయం లో ప్రభుత్వం వీటి అమలుకు వీలుగా నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది.జనవరిలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాల్లో 20 వేల జమ చేయడంపైన ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా సంక్రాంతి నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు దిశగా కార్యాచరణ సిద్ధం అవుతున్నట్లు సమాచారం. మంత్రివర్గ సమావేశంలో ఈ రెండు పథకాల అమలుతో పాటుగా అమ్మకు వందనం అమలు ముహూర్తం పైనా నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.




# తల్లి పాత్రలో తొలిసారి

బాలీవుడ్ కథానాయికల్లో తాప్సీది ఓ ప్రత్యేకమైన ఇమేజ్. తొలినాళ్లలో తను గ్లామర్ పాత్రలే పోషించింది. అయితే.. 'పింక్' సినిమా గ్లామర్ పాత్రల నుంచి ఆమెను గ్రామర్ పాత్రల వైపు మళ్లేలా చేసింది. దాంతో స్త్రీ ప్రాధాన్యతా చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది తాప్సీ. ప్రస్తుతం ఆమె హిందీలో 'గాంధారి' అనే చిత్రంలో నటిస్తున్నది. కిడ్నాప్ అయిన కూతుర్ని రక్షించుకోవడం కోసం ఓ తల్లి చేసిన పోరాటమే ఇతివృత్తంగా ఈ సినిమా రూపొందుతున్నది. దేవాశిష్ మఖిజా దర్శకుడు. ఈ సినిమా నిర్మాణం చివరి దశలో ఉంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'గాంధారి' సినిమా గురించి మాట్లాడింది తాప్సీ. 'ఇప్పటివరకు చాలా సినిమాల్లో నటించాను. బాలీవుడ్‌తో పాటు ఇతర భాషల్లో కూడా సినిమాలు చేశాను. కానీ తల్లిగా నటించే అవకాశం మాత్రం రాలేదు. తొలిసారి 'గాంధారి'లో ఓ ఆడపిల్ల తల్లిగా నటిస్తున్నాను. నిజంగా ఇదినాకు అరుదైన అవకాశం. తల్లి పాత్రను ఆధారంగా చేసుకొని రూపొందే చిత్రాలకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. ఎందరో తల్లులకు స్ఫూర్తినిచ్చే కథ ఇది' అని ఆనందం వ్యక్తం చేసింది తాప్సీ.



# నాగచైతన్య జోడీగా..

ప్రస్తుతం తెలుగు చిత్రసీమలో పంజాబీ భామ మీనాక్షి చౌదరి హవా నడుస్తున్నది. ఈ ఏడాది వరుసగా భారీ సినిమాల్లో ఆమె అవకాశాలను సొంతం చేసుకుంది. ఇటీవల విడుదలైన 'లక్కీ భాస్కర్' చిత్రంతో కెరీర్‌లోనే మంచి విజయాన్ని దక్కించుకోవడం ఈ సొగసరికి బాగా కలిసొచ్చింది. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించిన 'మెకానిక్ రాకీ' ఈ శుక్రవారం విడుదల కానుంది. మరో ఏడాది పాటు ఈ ముద్దుగుమ్మ డేట్స్ ఖాళీగా లేవని ఇండస్ట్రీలో వినిపిస్తున్నది. ఈ నేపథ్యంలో మీనాక్షి చౌదరి తెలుగులో మరో బంపరాఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. యువ హీరో నాగచైతన్య ప్రస్తుతం 'తండేల్' సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా అనంతరం ఆయన 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు. స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. ప్రస్తుతం కథానాయిక కోసం అన్వేషణ సాగుతున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ఇద్దరు నాయికలకు చోటుందని, అందులో ఒకరిగా పూజాహెగ్డేను ఇప్పటికే ఖరారు చేయగా..రెండో నాయికగా మీనాక్షి చౌదరిని ఎంపిక చేశారని తెలిసింది. త్వరలో అధికారిక ప్రకటన రానుందని సమాచారం. చైతన్య సరసన మీనాక్షి చౌదరి నటించడం ఇదే తొలిసారి. వీరిద్దరి కాంబినేషన్ కొత్తగా ఉంటుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇలా వరుసగా భారీ ఆఫర్లతో ఇండస్ట్రీలో లక్కీయెస్ట్ హీరోయిన్‌గా చెలామణి అవుతున్నది మీనాక్షి చౌదరి.





# శరవేగంగా 'ఫౌజీ'

ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ పీరియాడిక్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. ఇమాన్వి కథానాయిక. 1940 నాటి యుద్ధ నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లుగా సమాచారం. ప్రస్తుతం ఈ సినిమాపై ప్రభాస్ ఎక్కువగా ఫోకస్ పెట్టారని అంటున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తయ్యాయని, నాయకానాయికలపై కొన్ని కీలకమైన ఘట్టాలను తెరకెక్కించారని తెలిసింది. దేశభక్తి ప్రధానంగా చిత్రీకరించిన సన్నివేశాలు అద్భుతంగా వచ్చాయని, ప్రభాస్ పాత్రను నవ్యరీతిలో ఆవిష్కరిస్తూ దర్శకుడు హను రాఘవపూడి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని చెబుతున్నారు. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇదిలా వుండగా ప్రభాస్ తాజా చిత్రం 'రాజాసాబ్' వచ్చే ఏడాది ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతున్నది.

# రిలీజ్‌కు ముందే 'పుష్ప 2' హవా..

## ఓవర్సీస్‌లో సరికొత్త రికార్డ్

పుష్పరాజ్ అంటే ఫైర్ అనుకుంటివా.. వైల్డ్‌ఫైర్ అనుకుంటూ అల్లు అర్జున్ ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ట్రైలర్ సెకండ్స్‌లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా అరుదైన రికార్డును సాధించింది ఈ చిత్రం. అమెరికా అడ్వాన్స్ బుకింగ్స్‌లో తాజాగా 1 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ వసూలు చేసింది ఈ చిత్రం. సినిమా విడుదలకు ఇంకా 15 రోజులు ఉండగా.. ఇప్పుడే 1 మిలియన్ కలెక్ట్ చేయడంతో అమెరికాలో ఈ ఫీట్ సాధించిన ఫస్ట్ సినిమాగా నిలిచింది. అయితే విడుదలకు ముందే ఈ రేంజ్‌లో బుకింగ్స్ ఉంటే ఇంకా విడుదలయ్యాకా ఎలా ఉంటుందో అని ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com